# Awareness Program on Plastic

The **NSS Unit of Usha Rama College of Engineering and Technology** organized an **Awareness Program on Plastic Usage and Its Effects** at **Pottipadu Village**. The main objective of the program was to educate the villagers about the harmful effects of single-use plastics and to promote the use of eco-friendly alternatives.

During the event, **NSS volunteers conducted a rally** through the village streets carrying placards and raising slogans about reducing plastic use and keeping the environment clean. They also went **door-to-door interacting with residents**, explaining the environmental hazards caused by plastic waste and encouraging them to adopt cloth and jute bags instead.

Volunteers highlighted the importance of **reducing, reusing, and recycling plastic materials** and demonstrated simple methods to minimize plastic usage in daily life. Informative talks and interactive sessions were conducted to spread awareness among children and local residents.



తెలుగు తేజం

**ఉషారామా ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ పై అవగాహన ర్యాలీ**

**గన్నవరం (తెలుగు తేజం ప్రతినిధి)** తేలప్రోలు ఉషారామా ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం ప్లాస్టిక్ పై అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీ కళాశాల నుండి పొట్టిపాడు గ్రామం వరకు సాగింది. ఈ సందర్భంగా విద్యార్థి స్వచ్ఛంద సేవకులు (ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు) గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలకు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే ప్రమాదాలను వివరించారు. విద్యార్థులు ప్లాస్టిక్ వల్ల కలిగే పర్యావరణ సమస్యలను ప్రజలకు తెలియజేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలు నేలలో కరుగవు, నీటిని, గాలిని కాలుష్యానికి గురిచేస్తాయని, పశువులు వాటిని తినడం వల్ల ప్రాణనష్టం జరుగుతుందని అవగాహన కల్పించారు. వీరు ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ బాటిళ్లు, ప్లాస్టిక్ గ్లాసులు వంటి వస్తువుల వాడకాన్ని తగ్గించాలి అని, వాటి స్థానంలో జ్యూట్, వస్త్రం, లోహం, గాజు వంటి పునర్వినియోగ పదార్థాలను వాడాలని సూచించారు. గ్రామ ప్రజలకు ప్లాస్టిక్ ఫ్రీ విలేజ్ గా మారే లక్ష్యంతో చర్యలు చేపట్టాలని విద్యార్థులు ప్రోత్సహించారు. ప్రతి ఇంట్లో వ్యర్థాలను వేరుచేయడం, ప్లాస్టిక్ కు బదులుగా పునర్వినియోగ వస్తువులు వాడడం వంటి పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. వి. శ్రీహరిబాబు మాట్లాడుతూ, "ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ప్రతి ఒక్కరి బాధ్యత. పర్యావరణ పరిరక్షణలో యువత ముఖ్య పాత్ర పోషించాలి" అని అన్నారు.



ABN ఆంధ్రజ్యోతి

**ప్లాస్టిక్ నియంత్రణ అందరి బాధ్యత**

ప్లాస్టిక్ నియంత్రణపై ఉషారామా విద్యార్థుల ర్యాలీ

**ఉంగుటూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి)**: ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పర్యావరణాన్ని పరిరక్షించడం అందరి బాధ్యత అని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వి.శ్రీహరిబాబు అన్నారు. తేలప్రోలు ఉషా రామా ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం ప్లాస్టిక్ నియంత్రణపై విద్యార్థులు అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకానికి స్వస్తి పలకాలని నినదిస్తూ ప్లకార్డులు, బ్యానర్లతో స్థానిక కళాశాల నుంచి ప్రారంభించిన ఈ ర్యాలీ జాతీయ రహదారి మీదుగా పొట్టిపాడు వరకు కొనసాగింది. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్లాస్టిక్ వినియోగంవల్ల కలిగే అనర్థాలను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రజలకు వివరించారు. ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి కలిగే ముప్పును తెలియజేసే కరపత్రాలను స్థానికులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉషారామ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ అవగాహన ర్యాలీ




**ఉంగుటూరు, ఉదయతార :** ఉషారామా ఇంజినీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ అవగాహన ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీ కళాశాల నుండి పొట్టిపాడు గ్రామం వరకు సాగింది. ఈ సందర్భంగా విద్యార్థి స్వచ్ఛంద సేవకులు (ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు) గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలకు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే ప్రమాదాలను వివరించారు. విద్యార్థులు ప్లాస్టిక్ వల్ల కలిగే పర్యావరణ సమస్యలను ప్రజలకు తెలియజేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలు నేలలో కరుగవు, నీటిని, గాలిని కాలుష్యానికి గురి చేస్తాయని, పశువులు వాటిని తినడం వల్ల ప్రాణనష్టం జరుగుతుందని అవగాహన కల్పించారు. వీరు ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ బాటిళ్లు, ప్లాస్టిక్ గ్లాసులు వంటి వస్తువుల వాడకాన్ని తగ్గించాలి అని, వాటి స్థానంలో జ్యూట్, వస్త్రం, లోహం, గాజు వంటి పునర్వినియోగ పదార్థాలను వాడాలని సూచించారు. గ్రామ ప్రజలకు 'ప్లాస్టిక్ ఫ్రీ విలేజ్'గా మారే లక్ష్యంతో చర్యలు చేపట్టాలని విద్యార్థులు ప్రోత్సహించారు. ప్రతి ఇంట్లో వ్యర్థాలను వేరు చేయడం, ప్లాస్టిక్ బదులుగా పునర్వినియోగ వస్తువులు వాడడం వంటి పద్ధతులను వివరించారు. అనంతరం కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. వి. శ్రీహరి బాబు "ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ప్రతి ఒక్కరి బాధ్యతని,పర్యావరణ పరిరక్షణలో యువత ముఖ్య పాత్ర పోషించాలి" అని వివరించారు.

S










